# Press Clipping

| | |
|---|---|
| **Publication** | Surya |
| **Date** | July 5, 2013 |
| **Page No** | 06 |
| **Edition** | Guntur |
| **Headline** | The new age biotechnology to fight white grubs, nematodes & termites! |

## కామసన్ బయోటెక్నాలజీ నుంచి

# ఈపీఎన్ విడుదల

**విజయవాడ, మేజర్‌న్యూస్ :** దేశంలో అగ్రగామి బయో టెక్నాలజీ కంపెనీ కామ్‌సన్ బయోటెక్నాలజీస్ లిమిటెడ్ ఆవిష్కరించిన ఈపీఎన్‌తో పంటలకు వేరు పురుగులు, నులి పురుగులు, చెద పురుగుల నుండి సంపూర్ణ రక్షణ లభిస్తుందని ఆ సంస్థ సీఈవో సంతోష్‌నాయర్ తెలిపారు. తక్కువ వ్యయంతో కూడిన ఈ ఈపీఎన్ సురక్షితమైనది, పర్యావరణ స్నేహపూర్వకమైనదని ఆయన పేర్కొన్నారు. దేశంలో దాదాపు 55 లక్షలకు పైగా ఎకరాల్లోని చెరకు, వేరుశెనగ, మొక్కజొన్న, కూరగాయలు, ప్లాంటేషన్‌లకు నులి పురుగులు నష్టపరుస్తున్నాయన్నారు. పర్యావరణ స్నేహపూర్వక వ్యవసాయం మన దేశంలో తక్కువగా జరుగుతున్నందున తమ సంస్థ ఆ దిశగా ప్రయత్నాలు జరిపి ఈపీఎన్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. కామ్‌సన్ అందిస్తున్న సంకరజాతి విత్తనాలు, జీవ ఎరువులు, బయోసైడ్స్ తదితర ఉత్పత్తులేవీ విషపూరితాలు కావని స్పష్టం చేశారు. ఈపీఎన్ కాల్‌టర్మ్ ద్వారా కేవలం 15 రోజుల్లోనే మంచి ఫలితాలు పొందవచ్చని పేర్కొన్నారు.